# "MEGA EYE CAMP"

Organised by: National Service Scheme

(In association with Akshaya Eye Hospitals, Vijayawada)

24th September, 2019




Screening tests to the students by Dr. K.Vijaya Sekhar in Mega Eye Camp



Participation of students in the Eye Camp




Staff participated in the mega eye camp

## NEWSPAPER CLIPPINGS



### ఆరోగ్య సమస్యల పై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్, సెప్టెంబరు 24 : విద్యార్థులు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్ అన్నారు. అక్షయ నేత్ర వైద్యశాల, కేబీఎన్ కళాశాల, విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా అండ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనేది ఆర్యోక్తి అన్నారు. కళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళ్ల పరీక్షలతో పాటుగా సిబ్బందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆంధ్రజ్యోతి Wed, 25 September 2019
https://epaper.andhrajyothy.com/c/43995825



### అనారోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 24: విద్యార్థులు అనారోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. అక్షయ నేత్ర వైద్య శాఖ, కెబీఎస్ కళాశాల, విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా అండ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం పనికిరాదన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వలన చాలా ఆరోగ్య సమస్యలు వెంటాడతాయన్నారు. ప్రతి రోజూ కొద్దిసేపు వ్యాయమం చాలా అవసరమన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రదానం అనేది ఆర్యోక్తి అన్నారు. కళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కళ్లను ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చాలా సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు కళ్ల పరీక్షలతో పాటుగా సిబ్బందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను కూడా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీవోలు జె పాండురంగారావు, సాగరిక, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



బీపీ చూయించుకుంటున్న తూనుకుంట్ల శ్రీనివాసు

ఈనాడు
epaper.eenadu.net

## అవగాహనతోనే ఆరోగ్య సమస్యలు దూరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న శ్రీనివాస్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని కేబీఎన్ కళాశాల కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ అన్నారు. అక్షయ నేత్ర వైద్యశాల, కేబీఎన్ కళాశాల, విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా అండ్ నర్సింగ్, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం పనికి రాదన్నారు. రోజూ వ్యాయామం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేత్ర వైద్య నిపుణులు కోలా విజయశేఖర్ మాట్లాడుతూ నేత్ర సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. విద్యార్థులకు నేత్ర పరీక్షలు, బీపీ, ఈసీజీ, మధుమేహం వంటి పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపల్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 25/09/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST )
PageNo : Page 02

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**వన్‌టౌన్:** వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. అక్షయ నేత్ర వైద్య శాల, కేబీఎన్ కళాశాల, విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా అండ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం పనికిరాదన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో చాలా ఆరోగ్య సమస్యలు వెంటాడతాయన్నారు. ప్రతి రోజూ కొద్దిసేపు వ్యాయమం చాలా అవసరమన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రదానం అని అన్నారు. నేత్రాలపై చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కళ్లను ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చాలా సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేత్ర పరీక్షలతో పాటుగా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీఓలు జె.పాండురంగారావు, సాగరిక, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి Wed, 25 September 2019
https://epaper.sakshi.com/c/4399

# Report

KBN College NSS Units conducted “Mega Eye Camp” on 24th September, 2019 in association with Akshaya Eye Hospitals, Vijayawada. Dr. K. Vijaya Sekhar Asst. Professor, Siddhartha Medical College, explained about the importance of eye and its problems. Conducted screening tests to the students and staff members. They advised the students and staff to take measures so as to prevent eye diseases. Nearly 780 students and 55 staff members participated in the eye camp. Secretary& Correspondent Sri T. Srinivasu, KBN College, said that the main objective of the camp is spreading awareness regarding health among people, people also get useful information about their health and the needy patients get treatment at free of cost. Principal Dr. V. Narayana Rao, Vice-Principal Sri E. Vara Prasad, Director for Academics & Planning Sri P. L. Ramesh attended the camp. The camp was organised by the NSS Programme Officers Sri J. Pandu Ranga Rao, Smt. B. Sagarika and Sri D. Pavan Kumar.